# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

**ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్**

## వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 17-05-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-05-17 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-05-18 | 2024-05-19 | 2024-05-20 | 2024-05-21 | 2024-05-22 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 22.0 | 5.0 | 5.0 | 4.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 36.2 | 33.2 | 34.4 | 36.4 | 36.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.5 | 24.4 | 24.9 | 25.4 | 26.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 82 | 85 | 83 | 80 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 75 | 67 | 58 | 52 | 55 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 6 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 160 | 180 | 180 | 180 | 160 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 7 | 7 | 6 | 6 |

### వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

### సాధారణ సలహా:

అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున రైతులు కళ్ళాలపై ఉన్న ధాన్యాన్ని ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరుచుకోవాలి.

### ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున రైతులు కళ్లాలపై ఉన్న ధాన్యాన్ని భద్రపరచి లోతు దుక్కులు చేసుకోవాలి

### పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) రైనాక్సిపైర్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| చెఱకు | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వ చనిపోయిన మొక్కలనుండి మొవ్వను పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. పురుగు ఉధృతిని గమనించడానికి ప్రతి 300 చ.మీ.కు ఒకటి చొ.న. దీపపు ఎరలను అమర్చుకొని పురుగు ఉధృతిని బట్టి స్పైనోసాడ్ 0.25 మి.లీ./ లీ. (లేక) ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| రైన్ వాటర్ హార్వెస్టింగ్ | • ప్రస్తుతంఅక్కడక్కడవేసవి వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు నేలను మెత్తగా దుక్కి చేసి చదును చేయాలి. దీని వలన నీటి నిల్వ సామర్ధ్యం పెరుగుతుంది అంతేకాక పురుగుల గుడ్లు, ప్యూపాలు మరియు ఇతర శిలీంధ్ర బీజాలు ఎండకు బయటపడి నశించిపోతాయి. |